# ప్రజా గొంతుకగా ముందుకు వస్తున్న ఆశీర్వదించండి

- **ఆకునూరు గ్రామ 6 వ వార్డు అభ్యర్థి స్వర్గం శ్రీకాంత్**

**చేర్యాల, డిసెంబర్ 10 (సిద్దిపేట పవర్)**

ప్రజా సమస్యల పరిష్కారానికై నిరంతర శ్రామికుడిగా మీ ముందుకు వస్తున్నా ఆశీర్వదించి గెలిపించాలని ఆకునూరు గ్రామ 6 వ వార్డు అభ్యర్థి స్వర్గం శ్రీకాంత్ కోరారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రజా సమస్యలపై పోరాటం చేస్తున్నాను అని , ఏ పని అయిన ఏ ఉన్నత స్థాయి ఉద్యోగి దగ్గరకు వెళ్ళి అయిన సమస్యల పరిష్కారం మాట్లాడే హక్కు తనకు ఉంది అని స్వర్గం శ్రీకాంత్ తెలిపారు..6 వ వార్డు ప్రజలు అందరూ గ్యాస్ పొయ్యి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలి అని శ్రీకాంత్ విజ్ఞప్తి చేశారు..



# మిరుదొడ్డి స్థానిక ఎన్నికల ప్రచారంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావు

**సిద్దిపేట పవర్ డిసెంబర్ 9 మిరుదొడ్డి**

మెదక్ ఎంపీ మాధవనేని రఘునందన్ రావు మిరుదొడ్డి గ్రామపంచాయతీ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఎంపీ మాట్లాడుతూ ఢిల్లీకి రాజైన తల్లికి కొడుకే అంటూ దుబ్బాక ప్రాంతం మిరుదొడ్డి గ్రామాన్ని మర్చిపోలేని అన్నారు. దుబ్బాక ఉప ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిచి మిరుదొడ్డికి నాలుగు కోట్ల రూపాయలతో గ్రామంలో హనుమాన్ టెంపుల్ నుంచి పోలీస్ స్టేషన్ వరకు సిసి రోడ్డు, కోటి రూపాయలతో కల్వర్టు పనులు చేశానని గుర్తు చేశారు. గ్రామాలలో అభివృద్ధికి ఢిల్లీ సెంట్రల్ గవర్నమెంట్ నుండి నిధులు వస్తున్నాయి కల్లిబొల్లి మాటలు చెప్పే రాజకీయ నేతల మాటలు నమ్మి బిఆర్ఎస్ కాంగ్రెస్ కాంట్రాక్టు చేసుకునే నాయకులకు ఓట్లేస్తే



గ్రామం అభివృద్ధి చెందదని కష్టపడి పనిచేసి అభివృద్ధి సహాయపడే వ్యక్తికి ఓటేస్తే గ్రామం అభివృద్ధి చెందుతుందని వారు అన్నారు. బిజెపి బలపరిచిన అభ్యర్థి కానుగంటి స్వప్న శ్రీనివాస్ కత్తెర గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు. అనంతరం కొత్త బస్టాండ్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.









# ప్రచారంలో దూసుకుపోతున్న శనిగరం స్వాతి బాబు

**నంగునూరు, డిసెంబర్10 (సిద్దిపేట పవర్)**

నంగునూరు మండలం నర్మెట గ్రామంలో గ్రామ సర్పంచ్ ఎలక్షన్ ప్రచారంలో భాగంగ శనిగరం స్వాతి బాబు ఇంటింటి ప్రచారం చేయగా నర్మెట యువత ప్రతి ఓటర్ కూడా పుట్ బాల్ కు ఓటు వేస్తామని హామీ ఇచ్చారు. ఇక్కడ నీ గుర్తు ముఖ్యం కాదు నీ మంచి మనస్తత్వం కలుపుగోలుతనమే నీకు భారీ మెజార్టీ ఇస్తుందని గ్రామ ప్రజలు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా శనిగరం స్వాతి బాబు మాట్లాడుతూ గ్రామాభివృద్ధి నా లక్ష్యం అని పుట్ బాల్ కు ఓటు వేసి నన్ను భారీ మెజార్టీ తో గెలిపించాలని గ్రామ ప్రజలందరినీ కోరుకుంటు న్నాను అని తెలిపారు.





# ప్రజా సమస్యలే ప్రథమ లక్ష్యం

- **ఆకునూరు గ్రామ 8 వ వార్డు అభ్యర్థి ముచ్చాల శ్రీనివాస్**

**చేర్యాల, డిసెంబర్ 10 (సిద్దిపేట పవర్)**

ప్రజా సమస్యలు తీర్చడమే ప్రథమ లక్ష్యంగా ప్రజా సేవ కోసం ముందుకు వస్తున్నాను అని గ్రామ 8 వ వార్డు అభ్యర్థి ముచ్చాల శ్రీనివాస్ తెలిపారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేను నా వార్డు సభ్యులకు చేసిన సేవ చేశాను అని, ఇక ముందు కూడా అలానే చేస్తాను అని, దానిని గుర్తించి నాకు ఓటు వేసి గెలిపించాలి అని శ్రీనివాస్ విజ్ఞప్తి చేశారు..వార్డు ను అన్ని విధాలుగా పార్టీలకు అతీతంగా అభివృద్ధి చేస్తానని శ్రీనివాస్ హామీ ఇచ్చారు..



# పెద్ద చీకోడ్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





- **పెద్ద చీకోడ్ ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడమే లక్ష్యం**
- **ఓటేసి సేవ చేసేభాగ్యం కల్పించండి**
- **పాలకుడిని కాదు సేవకుడిని**
- **అబద్ధాలు చెప్పా .అభివృద్ధి చేస్తా**
- **పార్టీలకతీతంగా అభివృద్ధి చేసుకుందాం**

**దుబ్బాక సిద్దిపేట న్యూస్ డిసెంబర్ 10 ప్రతినిధి**

పెద్ద చీకోడ్ గ్రామ సర్పంచ్ అభ్యర్థి గా కుంభాల రాజు గెలిపించండి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్ది అభివృద్ధిలో పెద్దచీకోడ్ ను అగ్రగామిగా ముందు ఉంచుతానని సర్పంచ్ అభ్యర్థి కుంభాల రాజు అన్నారు. బుధవారం గ్రామంలోని ఇంటింట ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఓటర్లతో మాట్లాడుతూ గ్రామంలోని అనేక అభివృద్ధి పనులు నిలిచిపోయాయని ఇంకా పరిష్కారం కావాల్సిన పనులు ఎన్నో ఉన్నాయని వాటిని అధికారులతో ప్రశ్నించి పరిష్కరించే దిశగా గ్రామంలోని పలుకుల యువజన సంఘాల నాయకులు మహిళా సంఘాలు గ్రామస్తుల సహాయ సహకారాలతో ముందుకు సాగుతానని గ్రామ అభివృద్ధి కోసం చేపట్టబోయే ప్రతి కార్యక్రమం ప్రజలకు తెలియజేసిన తర్వాతనే శ్రీకారం చుడతానని తెలిపారు. ప్రభుత్వ ప్రయోజన పథకాలు అర్హులైన ప్రతి కుటుంబాలకు అందేలా చూస్తానని యువతకు ఉపాధి అవకాశాలు మహిళా సంఘాల సభ్యుల శ్రేయస్సు కోసం పలు రకాల ఉపాధి అవకాశాల కోసం పరిశ్రమలను ఏర్పాటు చేస్తానని తాను అబద్ధాలు చెప్పానని చెప్పిన అభివృద్ధి చేసి చూపించని తర్వాత ప్రజలు చేసిన ఏ శిక్షకైనా తాను సిద్ధంగా ఉంటానని, ప్రజాసేవయే లక్ష్యంగా పుట్టిన ఊరికి సేవ చేసుకొని పెద్దచికోడు పేరు నిలపాలని ఉద్దేశంతోనే పోటీ చేస్తున్నానని తెలిపారు. గెలిచిన త్వరలోనే ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేరుస్తానని తెలిపారు రైతులందరికీ ధాన్యం ఆరబెట్టడానికి ప్రభుత్వ స్థలంలో స్థల సేకరణ ఏర్పాటు చేస్తాను. ఇల్లు లేని నిరుపేదలందరికీ ఇంటి స్థలం తోపాటు ఇల్లు నిర్మించి ఇస్తానని హామీ ఇస్తున్నాను. గ్రామంలో వైద్యం విద్య ఉపాధి అవకాశాలు ప్రతి ఒక్కరికి అందే విధంగా చూస్తాను.

గ్రామంలో మినీ ఫంక్షన్ హాల్ షాదీ ముబారక్ ఫంక్షన్ హాల్ ప్రభుత్వం స్థలంలోనే ఏర్పాటు చేస్తాను క్రీడాకారులకు క్రికెట్ వాలీబాల్ ఆట స్థలాన్ని మినీ స్టేడియం ఏర్పాటు చేస్తాను అసంపూర్తిగా మిగిలిపోయిన సిసి రోడ్లు డ్రైనేజీ వీధిలైట్లు ను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేస్తాను అంగన్వాడి కేంద్రాలు గ్రంథాలయం చిల్డ్రన్ పార్క్ ఏర్పాటు చేస్తాను సొంత ఖర్చులతో సావిత్రి మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహం ఏర్పాటు చేస్తాను. గత ఎన్నికల్లో స్వల్ప మెజార్టీతో ఓడిపోయిన కూడా ప్రజా సంక్షేమాన్ని విస్మరించలేదని గ్రామమే దేవాలయం ప్రజలే దేవుళ్ళుగా భావిస్తున్నానని భావోద్వేగానికి గురయ్యారు, గ్రామ ప్రజలు మళ్లీ ఒకసారి ఆలోచించి ఈ ఎన్నికల్లో కత్తెర గుర్తుకు ఓటు వేసి సర్పంచ్ అభ్యర్థిగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు.

## ఇంగు శివకుమార్ శోభ దంపతులకు భద్రాచల శేషవస్త్రాలు అందజేసిన
# భక్తిరత్న జాతీయ అవార్డు గ్రహీత రామకోటి రామరాజు

- **దిక్సూచి పత్రిక ఎడిటర్ ను అభినందించిన రామకోటి**

**దుబ్బాక సిద్దిపేట పవర్ డిసెంబర్ 10 ప్రతినిధి**



సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం లచ్చపేట గ్రామంలోని సీనియర్ లెక్చరర్, సీనియర్ పాత్రికేయులు, దిక్సూచి పత్రిక ఎడిటర్ అయినటువంటి ఇంగు శోభ శివకుమార్ దంపతులకు భద్రాచల దేవస్థాన సీతారాముల కళ్యాణ శేష వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలను రామకోటి రామరాజు అందజేసి, ఆశీర్వదించారు. గజ్వేల్ పట్టణానికి చెందిన భక్తిరత్న, జాతీయ అవార్డు గ్రహీత రామకోటి భక్త సమాజం వ్యవస్థాపక అధ్యక్షుడు, ధార్మిక సేవా నిర్వాహకుడు రామకోటి రామరాజు ప్రతి సంవత్సరం భద్రాచల సీతారాముల కల్యాణం కోసం ప్రత్యేకంగా గోటితో వొలిచిన తలంబ్రాలు భక్తుల నుంచి తీసుకెళ్లి, కల్యాణం అనంతరం తిరిగి వాటిని భక్తులకు అందజేసే బృహత్ కార్యాన్ని నిర్వహిస్తుంటారు. ఎక్కువ మంది భక్తులు స్వయంగా తాము వొలిచిన తలంబ్రాలు భద్రాద్రి రామయ్య కల్యాణంలో వినియోగించే భాగ్యం కలగాలని కోరుకుంటారు. అందులో భాగంగా లచ్చపేటలో శోభ శివకుమార్ దంపతులకు తలంబ్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాన్ని నిర్భయంగా వ్రాసి, ప్రపంచానికి తెలిపే వారే పాత్రికేయులని అన్నారు. ఆదర్శ పురుషుడు, మానవునిలో నైతిక విలువలు పెంపొందించే జీవనాన్ని నేర్పిన జగదభిరాముని విశేష కార్యక్రమాల ప్రచారంలో పాలుపంచుకుంటున్న పాత్రికేయులు ధన్యజీవులని అన్నారు. కాగా భద్రాచల సీతారాముల కల్యాణానికి గోటి తలంబ్రాలు అందించిన ఘనత ఈ దంపతుల దేనని రామరాజు రామరాజు అన్నారు.

# గ్రామానికి నిస్వార్థంతో పనిచేయడానికి మీ ముందుకు వస్తున్న ఒకసారి అవకాశం ఇవ్వండి.

- **ఎలుముల మహేశ్వరి దేవరాజ్**

**సిద్దిపేట పవర్ మిరుదొడ్డి డిసెంబర్ 10**



సిద్దిపేట జిల్లా మండల కేంద్రమైన మిరుదొడ్డిలో స్వతంత్ర అభ్యర్థిగా ఎలుముల మహేశ్వరి దేవరాజ్ గ్రామం లో స్థానిక సంస్థల సర్పంచ్ ఎన్నికల్లో బరిలో ఉండి ప్రచారంలో ముందంజలో ఉంటూ ఎలుముల మహేశ్వరి మాట్లాడుతూ తాను చదువుకున్న బిడ్డని గ్రామం పైన గ్రామ అభివృద్ధి పైన తనకు అనుభవం ఉంది ఆ అనుభవానికి గ్రామ ప్రజల సహకారం తోడైతే ఒక చదువుకున్న విద్యావంతురాలు సర్పంచ్ అయితే గ్రామంలో ముందుగా గ్రామంలో మహిళలు పడే ఇబ్బందులకు పైన వృద్ధులకు పెన్షన్ రాక ఎంతోమంది అవసరపాలవుతున్నారు కొంతమందికి సొంత ఇల్లు కూడా లేకుండా అద్దం ఇంట్లో ఉంటున్నారు ఇల్లు స్థలం ఉండి కూడా ఇల్లు కట్టలేని పరిస్థితిలో ఉన్న కుటుంబాలకు తాను సర్పంచ్ అయితే గ్రామాన్ని గ్రామంలోని సమస్యలన్నీ ఒక చదువుకున్న మీ తోడబుట్టిన అక్క చెల్లెలుగా మీతో కలిసి ఉంటానని ఒకసారి ఉంగరం గుర్తుకు ఓటు వేసి నన్ను గెలిపించవలసిందిగా కోరుతున్నామని ఎలుముల మహేశ్వరి దేవరాజు ఇంటింటా ప్రచార భాగంలో తెలిపారు.






